# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 19 ఏప్రిల్, 2025 | పేజీలు : 08




# భూభారతి చట్టంపై అవగాహన

-సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి త్వరలో మార్గదర్శకాలు

నిర్ణీత గడువులోపు భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం

-ఆధార్ తరహాలో భూధార్ సంఖ్య కేటాయింపు

అవగాహన సదస్సులలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

వివరాలు మెయిన్‌లో...

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అజ్జ వేణు, కడారి రాములు

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ఈ నెల 20వ తేదినా నిర్వహించే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు, ప్రధాన కార్యదర్శి కడారి రాములు పిలుపునిచ్చారు. శుక్రవారం సుభాష్ నగర్ ఏఐటియూసి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కేంద్రంలో 3వసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను మార్చి 4 కోడ్‌లుగా విభజించి దేశ కార్మికులను ఎఫ్‌డిఐలకు బానిసలుగా చేసే విధంగా సమ్మె హక్కు, కనీస వేతనాల హక్కు, సంఘం



పెట్టుకునే హక్కు అనేక హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నింటిని తిప్పికొడుతూ పోరాడాల్సిన అవస రం ఉందన్నారు. కాం ట్రాక్టు, క్యాజువల్ అని దోపిడి పేర్లు పెట్టి కార్మికులను దోపిడి చేయ డం మానుకోవాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మీ సం లక్ష్మ ణ్, సిఐటియూ నాయకులు కోడం రమణ, ఎగమంటి ఎల్లారెడ్డి, సూరం పద్మ, ఆకుల రాములు, సోమిశెట్టి ధశరథం, ప్రసాద్, గొట్టె రుక్మిణి, వెంగల శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



చొప్పదండి ఎమ్మెలే మేడిపల్లి సత్యం

**ప్రజాపక్షం/చొప్పదండి :** రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మద్ధతు ధరకు అమ్ముకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని రుక్మాపూర్, కొలిమికుంట, రాగంపేట, ఆర్నకొండ, చొప్పదండి, భూపాలపట్నం, వెదురుగట్ట గ్రామాల్లో ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాలకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తూ రైతులకు భరోసా కల్పిస్తున్నామన్నారు. నిర్వాహకులు రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, తాలు, తప్ప పేరుతో వారిని ఇబ్బంది పెట్టొద్దని, ఎటువంటి కోతలు విధించకుండా కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముమ్మాటికీ రైతు పక్షపాత ధోరణిలో పరిపాలన కొనసాగిస్తుందన్నారు. పండించిన పంట చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులను వారం రోజుల్లోనే వారి ఖాతాల్లో జమ చేస్తామన్నారు. అనంతరం వెదురుగట్టలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నియంతృత్వ వైఖరిని ఎండగట్టారు. హోంమంత్రి అమిత్ షా సహా బిజేపి నేతలు రాజ్యాంగంపై చేస్తున్న మూకుమ్మడి దాడిని ప్రతి భారతీయుడు ఖండించాల్సిన అవసరముందన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, కొండట్టు ఉత్సవ కమిటీ చైర్మన్,పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, సివిల్ సప్లై డిటి ఉష, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇంచార్జి లక్ష్మణ చారి, కార్యదర్శి తిరుపతి రెడ్డి, అసిస్టెంట్ రిజిస్టర్ జమున, వ్యవసా మార్కెట్ సెక్రటరీ రాజేశ్వరి, సూపర్‌వైజర్ శ్రవణ్ కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు, మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, కౌన్సిలర్లు పెరుమాండ్ల మానస గంగయ్య, కొట్టె అశోక్, మాజీ సర్పంచ్ జి.రాజేందర్ రెడ్డి, నాయకులు గుర్రం రమేష్, కడారి శంకర్, రాములు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో
# వాహనదారులు అప్రమత్తం

* హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్
* ప్రమాద ప్రాంతాలలో రంబుల్ స్ట్రిప్స్, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు

**ప్రజాపక్షం/హుజురాబాద్ :** కరీంనగర్ జిల్లా హుజరాబాద్ సబ్ డివజన్ పరిధిలోని కొన్ని ప్రాంతాలను ప్రమాదాలు కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని, అలాంటి ప్రదేశాలలో వాహనదారులు చాలా అప్రమత్తంగా ఉండాలని ఎసిపి శ్రీనివాస్ జి సూచించారు. ఇందులో భాగంగా శుక్రవారం సబ్ డివిజన్ పరిధిలోని ప్రమాద ప్రాంతాలను గుర్తించి అట్టి ప్రదేశాలలో ప్రమాద సూచికలతో పాటు ప్రమాద ప్రాంతాలను గుర్తించే వీలుగా రహదారులపై రేడియం స్టిక్కర్లు అంటించడం జరిగింది. తుమ్మనపల్లి, కేశవపట్నం గ్రామాలలో పలు రహదారి భద్రతా చర్యలను చేపట్టామన్నారు. ప్రమాదాలు సంభవించే




ప్రమాద ప్రాంతాలుగా గుర్తించిన చోట్ల వద్ద మోటారు వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్, రూరల్ సిఐ వెంకట్ గౌడ్ తో పాటు సిబ్బంది ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు విడుదల



* ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు నిర్మాణ పనులు ప్రారంభించాలి
* జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

వివరాలు మెయిన్‌లో...

# మున్సిపల్‌లో ఎర్రజెండా ఎగరడానికి కృషి

నగరంలో తిరుగులేని శక్తిగా సిపిఐ ఎదగాలి

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



వివరాలు మెయిన్‌లో...

# కార్మిక సంఘాల ఐక్య గర్జన..
## మే 20న దేశవ్యాప్త సమ్మెకు సిద్ధం



వివరాలు మెయిన్‌లో...

## దుర్శేడ్ ఆలయంలో అన్నమయ్య వారసుల ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** 12వ తరం అన్నమయ్య వారసులు శ్రీమాన్ తాళ్లపాక స్వామిజీ సతీసమేతంగా కరీంనగర్ రూరల్ మండలంలోని దుర్శేడ్ డివిజన్‌లో గల శ్రీవేణుగోపాల స్వామి మరకతలింగ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి శంకరునికి రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి మహత్యం భగవద్గీతపై ఉపదేశాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి దేవరాజ్ ప్రశాంత్ శర్మ చిగురాల మధుసూధనాచార్యలు, మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్‌రావు, నందాల తిరుపతి గౌడ్, అరవింద్ గౌడ్, పవన్ తదితరులున్నారు.

## నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి, జిల్లెల్లపల్లి గ్రామాల్లో నేడు శనివారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఐకెపి ఎపిఎం పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాపక్షం/ముత్తారం** : మండల కేంద్రంలోని 33 కేవీ ఫీడర్ మరమ్మతులలో భాగంగా లక్కారం, అడవి శ్రీరాంపూర్ గ్రామాల్లోని సబ్ స్టేషన్ పరిధిలో శనివారం మధ్యాహ్నం నాలుగు గంటల నుండి 5 గంటల 30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్కో ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మండల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల విద్యుత్ వినియోగదారులు విద్యుత్తు అంతరాయానికి సహకరించాలని ఏఈ కోరారు.

## గంగాధర క్రికెట్ టీంకు షూస్ స్పాన్సర్ చేసిన న్యాలకొండ

### ఎస్ఐ వంశీకృష్ణ చేతుల మీదుగా క్రీడాకారులకు అందజేత



**ప్రజాపక్షం/గంగాధర :** గంగాధర మండల కేంద్రానికి చెందిన క్రికెట్ జట్టు క్రీడాకారులు 16 మందికి న్యాలకొండ ప్రవీణ్‌రావు షూస్ స్పాన్సర్ చేశారు. క్రీడాకారులకు, యువతకు ఎల్లప్పుడూ అన్ని విధాలుగా అండగా ఉంటానని ప్రవీణ్‌రావు తెలిపారు. గంగాధర ఎస్ఐ వంశీకృష్ణ చేతుల మీదుగా క్రీడాకారులకు షూస్ అందజేశారు. ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువు, క్రీడల వైపు పయనించాలని సూచించారు. క్రీడలతో మానసికంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. జీవితంలో వ్యాయామం ఒక భాగంగా అలవాటు చేసుకోవాలన్నారు. డ్రగ్స్, గంజాయి వంటి వాటికి యువత బానిసలు కావొద్దన్నారు. ఈ సంధర్బంగా ప్రవీణ్‌రావును అభినందించారు. కార్యక్రమంలో యువ నాయకులు ఠాగూర్, మాజీ కొండగట్టు డైరెక్టర్ ఉప్పుల గంగన్న, క్రీడాకారులు గంట విజయ్, కట్ల శ్రీనివాస్, గుజ్జేటి లవకుమార్, పులిచెర్ల శశికిరణ్, ఉపేందర్, వివేకర్, ప్రణయ్, నరేష్, రామకృష్ణ, మధుకర్, ప్రదీప్, సాయి చరణ్, అఖిరా నందన్, ఉదబావ్ ఠాగూర్, ప్రమోద్, సంతోష్, వెంకటేష్, మధు, వేణు, తదితరులున్నారు.

## పంట కొనుగోలు చేయకుండా తాత్సారం తగదు



బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు

**ప్రజాపక్షం/రామడుగు :** రైతులు తమ పంట కొనుగోళ్ల కోసం కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారని, కోతుల బెడద, అకాల వర్షాల నుంచి పంటలను కాపాడుకోవడానికి నానా తంటాలు పడుతున్నారని బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి రామడుగు మండల శాఖ అధ్యక్షుడు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో సంఘటన్ సంరచన్ (పార్టీ సంస్థాగత నిర్మాణం) అభియాన్ ప్రోగ్రాం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన రామడుగు మం డలంలోని బిజెపిని మరింత బలోపేతం చేయడానికి తగిన కార్యచరణతో ముందుకు కొనసాగాలన్నారు. పోలింగ్ బూత్ స్థాయి మొదలుకొని మండల స్థాయి వరకు కమిటీలన్నీ పూర్తి చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలెప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు రామడుగు మండల బిజెపి శ్రేణులంతా సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై 16 నెలల కాలంలోనే తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట కొనుగోళ్ల కోసం కొనుగోలు కేంద్రాల వద్ద కంటికి నిద్ర లేకుండా పడిగాపులు కాస్తున్న రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం కనికరం లేకుండా వ్యవహరిస్తుందన్నారు. వాతావరణ శాఖ వర్ష సూచనలున్నాయని హెచ్చరిస్తున్నా ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండి రైతుల పంట కొనుగోలు చేపట్టకుండా రైతాంగాన్ని గోస పెట్టాలనుకోవడం దుర్మార్గమైన చర్య గా ఆయన అభివర్ణించారు. జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, మాజీ మండల శాఖ అధ్యక్షుడు ఒంటెల కరుణాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పు శ్రీనివాస్ పటేల్, యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి ఎడమ సాయి కృష్ణ, బూత్ కమిటీ అధ్యక్షుడు పెంచాల నరేష్ తదితరులున్నారు.

## రిక్షా కార్మికులకు జీతాల చెల్లింపునకు వినతి



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నగరపాలక రిక్షా కార్మికులకు మ్యాచింగ్ గ్రాంట్ నుంచి జీతాలు చెల్లించాలని, సీనియారిటి ప్రకారం ఔట్ సోర్సింగ్ కార్మికులుగా నియమించాలని కోరుతూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు శుక్రవారం వినతిపత్రం అందజేసినట్లు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్, ఎఐటీయూసీ కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు ఎం.ఎ.గౌస్‌లు తెలిపారు. 2002సంవత్సరం నుంచి ర్యాగ్ పిక్కర్స్ కార్మికులుగా 101 రిక్షాలకు 202 మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నప్పటికి వీరికి సకాలంలో వేతనాలు ఇవ్వడంలేదని, సరైన సౌకర్యాలు కల్పిం చడంలేదన్నారు. చాలీ చాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. గతంలోలాగా నెలవారీ సమావేశాలు నిర్వహించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్మికుల్లో 70 మందిని ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులుగా నియమించారని, మిగిలిన వారిని కూడ ఇదేవిధంగా నియమించాలని కోరినట్లు తెలిపారు.

# పెద్దపల్లిలో అంతర్రాష్ట్ర ఎటిఎం దొంగలు అరెస్ట్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్** : సులభంగా డబ్బులు సంపాదించాలని ఆరుగురు సభ్యులతో ఒక టీం గా ఏర్ప డి రాజస్థాన్ నుండి మధ్యప్రదేశ్ మహారాష్ట్ర రాష్ట్రాలలో తిరుగుతూ పెర్టో కంపెనీకి చెందిన ఎటిఎంలను గుర్తించి వాటి ద్వారా దొంగతనాలు చేస్తు , తెలంగాణ కి చేరుకొని ఎటిఎం దొంగతనం చేసిన రాజస్థాన్ కి చెందిన ఇద్దరు వ్యక్తులను శుక్రవారం అరెస్ట్ చేయడం జరిగినదని పెద్దపల్లి డిసిపి పి కరుణాకర్ తెలిపారు. పెద్దపల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిందితులైన ఇద్దరు అన్నదమ్ములుసిద్ధిక్ ఖాన్, ఆరిఫ్ ఖాన్ రాజస్థాన్ రాష్ట్రం చెందినవారని 15న కూనారం రోడ్లో గల ఏటీఎం ముందు భాగం విప్పి కస్టమర్లకు చెందిన డబ్బులు రాకుండా చేసి, అనంతరం ఆ డబ్బులను దోచుకొని ఏ మేరినట్టు ఉండేవారని, దీనిపై బ్యాంకు కస్టమర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మ ణ రావు దర్యాప్తు చేపట్టి ఇద్దరు నిందితుల శుక్రవారం రోజున పెద్దపల్లి రైల్వే స్టేషన్ కు వస్తుండగా సాయంత్రం 4 గంటలకు పోలిస్ వారు బ్యాగ్ లు చెక్ చేస్తున్నారని, పోలిస్ వారిని చూసి పారిపోతుండగా నిందితులను పట్టుకోవడం జరిగిందని తెలిపారు. నేరస్తుల మీద రాజస్తాన్ లో ఐదు కేసులు నమోదు అయి ఉన్నాయని, నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పెద్దపల్లి సిఐకె ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి



ఎస్ జె.లక్ష్మ ణ్ రావు, మల్లేశం, S.రాజు, రఘు, హెచ్ సి రమేష్, ప్రభాకర్, సతీష్, అనిల్ కుమార్, లను పెద్దపల్లి,డిసిపి పి.కరుణాకర్ అభినందించారు.

## దళితరత్న అవార్డు గ్రహీత బత్తుల పాండుకు సన్మానం



**ప్రజాపక్షం/జమ్మికుంట:** పలు సామాజిక, దళిత బహుజన ఉద్యమంలో పాల్గొని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లినందుకుగాను ప్రభుత్వం గుర్తించి అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ రవీంద్ర భారతిలో బత్తులపాండుకు దళిత రత్న అవా ర్డును అధికారుల చేతుల మీదుగా అందజేసింది. కాగా శుక్రవారం జమ్మికుంట మండలంలోని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దళితర రత్న అవార్డు గ్రహీత బత్తుల పాండును ఘనంగా సన్మానించారు. బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దబ్బెట రవీందర్, టిఏవైఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మైస సాంబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాచపల్లి వంశీ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు పోడేటి వేణు, నియోజకవర్గ ఇంచార్జి రాచపల్లి సాగర్, జిల్లా ఉపాధ్యక్షులు నరేష్ తదితరులున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలంలోని ర్యాలపల్లి, చెర్లపల్లి (ఆర్) గ్రామాలలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయిం చాలని, ఏ గ్రేడ్ ధాన్యం ధర రూ.2320, సి గ్రేడ్ రూ.2300 చొప్పున ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గ్రామాల్లో దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అట్ల రాజిరెడ్డి, పుల్కం గంగన్న, గరిగంటి కరుణాకర్, బూరుగు గంగన్న, బెజ్జంకి కళ్యాణ్, దానె ఓదెలు, గరిగంటి వెంకన్న, రాగల్ల రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అధికారులకు ఆలయ కమిటీ కృతజ్ఞతలు



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** అపర భద్రాద్రిగా పేరొందిన ఇల్లందకుంటలోని శ్రీ సీతా రామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల సంధర్బంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన పోలీసుల సేవలు చిరస్మరణీయమని ఇల్లందకుంట ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలె రామారావు అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి, రూరల్ సిఐ కోరె కిషోర్, ఇల్లందకుంట ఎస్ఐ రాజకుమార్, వీణవంక ఎస్ఐ తోట తిరుపతిని మర్యాదపూర్వకంగా కలిసి వారికి స్వామివారి ప్రసాదం, మెమొంటో, కళ్యాణం అక్షింతలు అందించి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో ధర్మకర్తలు పరమేశ్వర్, రవికిరణ్, గోపాల్ రెడ్డి, కిషన్‌రెడ్డి, చిరంజీవి, రామ్‌రెడ్డి, నాగరాజు, లావణ్య, శ్రీనివాస్, నారాయణరెడ్డి, రాజేందర్, మల్లేష్, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## రామగుండం తహసీల్దారుగా ఈశ్వర్



**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం తహసీల్దారు జి.కుమారస్వామి మంథనికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఇక్కడ నాయబ్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న శ్రీపాద ఈశ్వర్‌ను ఉన్నతాధికారులు నియమించారు. శుక్రవారం రామగుండం ఇన్‌ఛార్జి తహసీల్దారుగా ఈశ్వర్ బాధ్యతలు చేపట్టారు.

# 4 కోట్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన గులాబీ జెండా

25 వసంతాల గులాబీ జాతర విజయవంతం చేయండి

- కోరుకంటి చందర్

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి** : 4 కోట్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసి సగర్వంగా నిలిపింది గులాబీ జెండా అని,25 వసంతాల గులాబీ జాతరను విజయవంతం చేయాలని రామగుండం మాజీ శాసన సభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్య క్షుడు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజ తోత్సవ సభ సందర్భంగా లక్ష్మి నగర్ పట్టణ కమిటి సమావేశాన్ని స్థానిక మార్కండేయ కాలని లక్ష్మి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ స్థాపించి, ప్రజలను కదిలించి ఉద్యమం చేయకుంటే తెలంగాణ వచ్చేది కాదన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చెప్పిన అబద్ధాలను నమ్మి ప్రజలు అధికారం ఇచ్చారని, కానీ వచ్చిన అవకాశాన్ని ఆ పార్టీ నాయ కులు సద్వినియోగం చేసుకోక ఆగమాగం చేస్తున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను కంటికి రెప్పలా కాపాడిందని, అధికారం కోల్పోయినా ప్రజల వెంటనే ఉంటోందని, తమకు ఓట్లు వేయలేదని ప్రజ లను ఏనాడు పట్టించు కోకుండా ఉండలేదన్నారు. కేసీఆర్, బీఆర్ఎస్ ఒక్కటే ఈ రాష్ట్ర ప్రజలకు రక్షణగా ఉంటుందని స్పష్టం చేశా రు. భారత రాష్ట్ర సమితి 25 వ సంవత్సరంలో అడుగె డుతున్న సందర్భంగా రజతోత్సవ వేడుకల్లో భారీ బహి రంగ సభకి రామగుండం నియోజకవర్గం లో ఉన్నటు వంటి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరు కూడా వేలాదిగా తరలిరావాలని కోరారు. బిఆ



ర్ఎస్ పార్టీ లక్ష్మి నగర్ అధ్యక్షుడు నూతి తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, చల్లా రవీందర్ రెడ్డి , ఆడప శ్రీనివాస్, శ్రీ రామోజీ మహేష్ ,నారాయణదాసు మారుతి, రాచకొండ శ్రీనివాస్, గాలి లింగన్న ,కాగితం శ్రీనివాస్, గుర్రం పద్మ, మంజుల భాను, ఐల్ల నాగ రాజు, బొడ్డు స్వామి ,నాగరాజు, సంజీవ్, సురేష్ కాగి తం, గూటం కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**ప్రజాపక్షం/ధర్మపురి** : జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం జైన గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కుంట సుధాకర్ ఆధ్వర్యంలో సియంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రూ.లు 4,30,500 విలువ గల చెక్కులను సుధాకర్ పార్టీ నాయకులతో కలిసి లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కట్ట భువనేశ్వర్, కట్ట లక్ష్మణ్, కోరుట్ల శ్రీనివాస్, సిలివేరి సత్తన్న, శంకర్, రమేష్, రాజన్న, తిరుపతి పాల్గొన్నారు. **గిరిజన గూడెంలో బోరు బావి..** ధర్మపురి మండలంలోని కోసనూరి పల్లెలోని పెరుమాండ్ల గూడెంలో తీవ్ర నీటి ఎద్దడి వుందని తెల్పగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమా ర్ ఆదేశాలతో శుక్రవారం నూతనంగా బోరు బావి వేయించారు. ఈ సందర్భంగా గూడెం ప్రజలు విప్ అడ్లూరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కుంట సుధాకర్, ఏఎంసి డైరెక్టర్ ఎన్నం మధుకర్ రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఎఐటియుసి కృషితో రోటీ మేకర్ తిరిగి ప్రారంభం

- క్యాంటీన్ ను సందర్శించిన నాయకులు

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి** : సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ ఇంక్లైన్ క్యాంటీన్ లో గతంలో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఏర్పాటు చేసిన రోటీ మేకర్ ప్రారంబించక పోవడం మూలంగా రోటీ మేకర్ మిషన్ వృధాగా పడి తుప్పు పట్టిన సందర్భంగా, వాటిని తిరిగి బాగు చేసి ప్రారంభించాలని గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆర్జీ వన్ యాజమాన్యం తో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశం లో కోరిన మేరకు యాజమాన్యం తిరిగి రోటీ మేకర్ ను సంబంధించిన కంపెనీ తో మాట్లాడి బాగు చేసి ప్రారంభం చేయడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు. శుక్రవారం జిడికె వన్ ఇంక్లైన్ క్యాంటీన్ ను వారు సందర్శించిన



అనంతరం మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం లక్షల రూపాయలు ఖర్చుపెట్టి అన్ని క్యాంటీన్ లలో చపాతీ కోసం రోటీ మేకర్ మిషన్ లను కొనుగోలు చేసి ప్రారంబించ లేదని, దీని వల్ల అవి వృధాగా పడి ఉన్నాయని వాటిని బాగు చేసి ప్రారంభించాలని కార్మికులు అడిగిన మేరకు వాటిని తిరిగి వాడుకలోకి తేవడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు మానాల శ్రీనివాస్, కలవేణి రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

# పదవులు బాధ్యతలను పెంచుతాయి




ఎఐటియుసి ఉపప్రధాన కార్యదర్శి మడ్డి ఎలా గౌడ్

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి** : పదవులు బాధ్యతను పెంచుతాయని ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎలా గౌడ్ అన్నారు. సింగరేణి ఆర్జీ వన్ సివిల్ డిపార్ట్మెంట్ ఏఐటియుసి అసిస్టెంట్ సెక్రటరీ గా బొల్లి శ్రీనివాస్ నియామకం గురువారం సాయంత్రం గోదావ రిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగినది. ఏఐటియుసి సివిల్ డిపార్ట్మెంట్ డెలిగేట్ ల సమావేశంలో బొల్లి శ్రీని వాస్ ను అసిస్టెంట్ సెక్రటరీ గా డెలిగేట్ లు ఎన్నుకున్నా రు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అసిస్టెంట్ సెక్రట రీగా నియమించినందుకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తన బాధ్యతలు సక్రమంగా నిర్వహించి కార్మి కుల అభ్యున్నతికి తోడ్పడుతానని తెలిపారు.ఈ సమావే శంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ బ్రా ంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలు మాట్లాడగా, బ్రాంచి నాయకులు రంగు శ్రీను, ఎస్ వెంకట్ రెడ్డి, బోగ సతీష్ బాబు, డిపార్ట్మెంట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్, సివిల్ డిపార్ట్మెంట్ ఏఐటియుసి నాయకులు బిట్టి వెంకటేశ్వర్లు, అటికేటి రాజు, దోరగండ్ల మల్లయ్య, తదితరులు పాల్గొని బొల్లి శ్రీనివాస్ కు అభినందనలు తెలిపారు.

# అర్హులకు లేబర్ కార్డులు ఇవ్వాలి

-బిల్డింగ్, కన్సల్టింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కిరణ్

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి** : జగిత్యాలలో గృహ నిర్మాణ వ్యవస్థ దెబ్బతిన్నదని వీటిపై ఆధారపడ్డ కార్మి కుల కుటుంబాలు ఇబ్బందుల పాలవుతున్నారని తెలంగాణ బిల్డింగ్, కన్సల్టింగు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం. కిరణ్, గౌరవ అధ్యక్షులు వెన్న మహేష్‌లు ఆందోళన వ్యక్తం చేశారు.21,22 రెండు రోజుల పాటు రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో జరిగే 4వ రాష్ట్ర మహాసభల గోడ ప్రతులను శుక్ర వారం జగిత్యాలలో ఎఐటియుసి పిలుపు మేరకు నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కిరణ్, మహేష్‌లు మాట్లాడుతూ బయటి రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికుల వల్ల స్థానిక లేబర్లకు ఉపాధి దెబ్బతి న్నదని పేర్కొన్నారు. స్థానిక కార్మికులకు ప్రభుత్వ నిర్మాణ రంగంలో పని కల్పించాలని వారు డిమాండ్ చేశారు. జగిత్యాలలో అర్హులైన కార్మికులకే లేబర్ కార్డులు ఇచ్చి ఆదుకోవాలని కిరణ్, మహేష్ లు అధి కారులను కోరారు. కార్యక్రమం లోజగిత్యాల టౌన్



కార్యదర్శి శివప్రసాద్ జిల్లాప్రధాన కార్యదర్శి రామి ళ్ళ రాంబాబు, కోశాధికారి మల్లేశంరంజిత్, ప్రశా ంతు, ప్రతాప్ సింగ్ పి.నాగరాజు తదితరులున్నారు.

# కాంగ్రెస్ నాయకుల నిరసన రాస్తారోకో



**ప్రజాపక్షం/గోదావరిఖని** : నేషనల్ హెరాల్డ్ కేసు ఛార్జిషీట్‌లో అక్రమంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడాన్ని నిరసిస్తూ గోదావరిఖని యైటింక్లయిన్‌కాలనీ వద్ద ప్రధాన రహదారిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం రాస్తారోకో చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయ ప్రతికారం కోసమే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నదని కాంగ్రెస్ పార్టీ యైటింక్లయిన్‌కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్ అన్నారు. కాంగ్రెస్ నాయకుల నిరసన ప్రదర్శనతో వాహనాల రాకపోకలకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

# నాలుగు గ్రామాల్లో ర్యాలీలు, ప్రతిజ్ఞలు

**ప్రజాపక్షం/మల్లాపూర్** : మండలంలోని గొర్రెపల్లి, వేంపల్లి, వెంక టరావుపేట, రేగుంట గ్రామాలలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమాలను శుక్రవారం చేప ట్టారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణా రావు, కార్యక్రమం ఇంచార్జీ సత్యగౌడ్‌తో కలిసి పాల్గొన్నారు. అనం తరం నాలుగు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ప్రతిజ్ఞలు చేసి, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఇంటింటికి జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్పలత నర్సయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి, మాజీ ఎంపిపి నల్ల రాజన్న, సేవాదళ్ మండల అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్, ఏఎంసి డైరె క్టర్లు నల్ల రాజరెడ్డి, నూతిపెల్లి రాజం, బండారి రమేష్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పణ



**ప్రజాపక్షం/ధర్మపురి** : జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానం పక్షాన గోదావరి నదీ తీరంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించు కుని శుక్రవారం దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్ ఆధ్వర్యంలో మేళతాళాలతో పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుకెళ్లి మహాలక్ష్మి అర్చకులు బాలకృష్ణకు అందజేశారు. ధర్మకర్తలు మహేందర్, గణేష్, వెంకటేష్, పోచయ్య, రవీందర్, పవన్ కుమార్, శ్రీధర్, సాయి కిరణ్, సౌజన్య, తిరుపతి, సుధాకర్, మల్లేష్, అర్చకులు శ్రీనివాస చారి, రమణయ్య, సూపరిం టెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రామగుండం తహసీల్దారుగా ఈశ్వర్



**ప్రజాపక్షం/రామగుండం** : రామగుం డం తహసీల్దారు జి.కుమారస్వామి మం థనికి బదిలీ అయ్యారు. ఆయన స్థానం లో ఇక్కడ నాయబ్ తహసీల్దార్‌గా పనిచే స్తున్న శ్రీపాద ఈశ్వర్‌ను ఉన్నతాధికా రులు నియమించారు. శుక్రవారం రామ గుండం ఇన్‌ఛార్జి తహసీల్దారుగా ఈశ్వర్ బాధ్యతలు చేపట్టారు.

## 'స్వశక్తి' భవన నిర్మాణ శంకుస్థాపనలోపాల్గొన్న కలెక్టర్



**ప్రజాపక్షం/వీర్నపల్లి:**మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న స్వశక్తి భవన నిర్మాణానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మండల అధికారులు, నాయకులతో కలిసి శుక్రవారం భూమి పూజ చేశారు. 40 లక్షల నిధులతో నిర్మించనున్న భవన నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం లాల్‌సింగ్ తండాలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. అలాట్మెంట్ పత్రాలను పొందిన వారు త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నాలుగు విడుతల్లో అందించే ఐదులక్షల ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిర్దేశించిన ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. మండలంలో ఇప్పటి వరకు 107 ఇండ్లకు అలాట్మెంట్ ఇవ్వగా, 20 ఇండ్లు మాత్రమే గ్రౌండింగ్ పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శంకర్, డిఆర్డిఓ శేషాద్రి, మండల ప్రత్యేక అధికారి, జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి రాందాస్, ప్రజా ప్రతినిధులు కే కే మహేందర్ రెడ్డి, ఎఎంసి చైర్మన్ రాములు నాయక్, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేషం యాదవ్, తహశీల్దార్ ముక్తర్ పాషా, ఎంపిడిఒ అబ్దుల్ వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు లక్ష రూపాయలు నిధులు విడుదల



**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల ప్రతినిధి:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో బేస్‌మెంట్ వరకు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న 24 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు లక్ష రూపాయలు నిధులు విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రభుత్వం ప్రతి మండలంలో పైలట్ ప్రాజెక్టు కింద ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసిందని, మన రాజన్న సిరిసిల్ల జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద మొత్తం 1023 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్స్ పంపిణీ చేశామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేసిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్స్‌లలో 300 ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, వీటిలో బేస్‌మెంట్ వరకు పనులు పూర్తి చేసుకున్న 24 మంది లబ్దిదారులకు ప్రభుత్వం మొదటి విడత ఆర్థిక సహాయం లక్ష రూపాయలు నేరుగా వారి బ్యాంక్ ఖాతాలో జమ చేసిందన్నారు. ప్రభుత్వం నాలుగు దశల్లో ఐదు లక్షల రూ.ల ఆర్థిక సహాయాన్ని గ్రీన్ చానెల్ ద్వారా విడుదల చేస్తుందని, హౌసింగ్ శాఖ అధికారులు నిర్మాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వేగంగా నిర్మించుకునేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.

## విహెచ్‌పి గోరక్షా విభాగ్ సమావేశం అధ్యక్షుడు బోయిని పద్మాకర్



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలం కేంద్రంలో గల రెడ్డి పంక్షన్ హల్ లో జిల్లా విశ్వహిందూ పరిషత్ గోరక్ష ఆధ్వర్యంలో ఈ నెల 20న ఆదివారం జరగబోవు విభాగ (జోనల్) స్థాయి సమావేశానికి ముఖ్యఅతిధిలు గా అఖిల భారత గోరక్ష సహ ప్రముఖ్ ఆకారపు కేశవ రాజు, రాష్ట్ర గోరక్ష ప్రముఖ్ ఇసంపల్లి వెంకన్న అలాగే ఆరు జిల్లాలకు సంబంధించిన గోరక్ష ప్రముఖులు పాల్గొంటారని జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మండల కేంద్రంలో జరుగుతున్న సమావేశానికి చుట్టుపక్కల గ్రామాలకు సంబంధించిన గో భక్తులు,సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతులు అందరూ పాల్గొనాలని ఆయన తెలిపారు.ఈనెల 20న మండల కేంద్రంలో జరిగే కరీంనగర్ విభాగ్ స్థాయి గోరక్ష గోఆధారిత వ్యవసాయం పై యువ రైతులకు అవగాహన కల్పించి గోవంశ రక్షణ గురించి తెలియజేస్తారని ఆయన అన్నారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గజం రాజు, జిల్లా గోరక్ష ప్రముఖ్ ఆడెపు నరేష్,విశ్వహిందు పరిషత్ మండల అధ్యక్షులు కుభకార్ అరుణ్,మండల గోరక్షా ప్రముఖ్ జంగిలి సత్యం,ప్రచార ప్రముఖ్ సమిండ్ల సత్యం ,ప్రధాన కార్యదర్శి ,మండల కన్వీనర్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు



**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంలోని అడవి పదిర, రంగంపేట గ్రామాల్లోని గ్లోరియస్ గాస్పల్ చర్చ్, కంచర్ల, వన్‌పల్లి, గర్జనపల్లి, మద్దిమల్ల గ్రామాల్లోని ప్రార్థన మందిరాలలో గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్‌లు యంఏసుదాసు, నతనీయెలు, సం సోన్, పౌల్ లు మాట్లాడుతూ మానవాళి కోసం ఏసుప్రభు చేసిన కృషి, త్యాగాల గురించి క్రైస్తవ సోదరులకు వివరించారు. క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు క్రైస్తవ మార్గంలో నడుస్తున్న వారికి ఎన్నో ఆధ్యాత్మి సత్యాలను నేర్పిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ సత్య మార్గాన్ని అలవరుచుకోవాలని, తల్లిదండ్రుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో పాస్టర్‌లు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## నేడు గోదావరిఖని, పాలకుర్తిల్లో పవర్ కట్!



**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖనిలో 33 కెవి లైన్, జనగామ, రామ్ మందిర్ ఏరియా, పిజి సెంటర్, గౌతమినగర్ సబ్‌స్టేషన్ల మరమ్మతులు చేపడ్తున్నందున శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఎన్పీడీ సీఎల్ ఎడీఈ కె.వెంకటేశ్వర్లు తెలిపారు. రామమందిర్ ఏరియా, జనగామ, పిజి సెంటర్, గౌతమి నగర్, శాంతినగర్, హనుమన్ నగర్, ఎక్స్ సర్వీసుమెన్ కాలనీ, చైతన్యపురికాలనీ, ప్రగతినగర్, మాతంగి కాలనీ, ఖాజిపల్లి, లక్ష్మిపురం గేట్ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు. అదేవిధంగా పాలకుర్తి మండలం బసంత్‌నగర్, కన్నాల సబ్‌స్టేషన్ల పరిధిలో మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆయా గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు వినియోగదారులు సహకరించాలని ఎన్పీడీసీఎల్ బసంత్‌నగర్ ఎఎఈ ఎం.ప్రసాద్ కోరారుపల్లి తిరుపతిలు ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎఎంసి చైర్‌పర్సన్ చిలుముల లావణ్య



**ప్రజాపక్షం /ధర్మపురి :** ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే వడ్లు విక్రయించి తగిన మద్దతు ధర పొందాలని జగిత్యాల జిల్లా ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ తెలిపారు. ధర్మపురి మండలంలోని జైన పిఏసిఎస్ చైర్మన్ సొల్ల నరేష్, తిమ్మాపూర్ సింగిల్ విండో చైర్మన్ సాయిని సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసి చైర్‌పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధర క్వింటాళు కి గ్రేడ్ ఏ రకానికి 2320, సాధారణ రకం ధాన్యానికి 2300 అందిస్తుందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చిలుముల లక్ష్మణ్, ఎఎంసి డైరెక్టర్లు ఎం.డి. రఫీయోద్దీన్, కాశెట్టి రాజేష్, ఎన్నం మధుకర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సి, కెజిబివిలో ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**ప్రజాపక్షం/వీర్నపల్లి:**మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ శుక్రవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్, సిబ్బంది రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం వ్యాక్సిన్‌ల గడువు తేదిని తనిఖీ చేశారు. ప్రభుత్వ వైద్య సేవలపై అందరికీ అవగాహన కల్పించాలని, సర్కార్ దవాఖానాల్లోనే ప్రసవాలు చేసుకునేలా గర్భిణులకు అవగాహన కల్పించాలని వైద్యులకు సూచించారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేశారు. వంట గదిలోని సరుకులు,కూరగాయల నాణ్యతను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడుతూ మెను ప్రకారం భోజనాలు పెడుతున్నారా అని, నాణ్యత ఎలా ఉంది అని పలు అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు.

## బిఆర్‌ఎస్ రజతోత్సవాలు విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/గోదావరిఖని :** తెలంగాణలోని 4 కోట్ల ప్రజల కలను సాకారం చేసి సగర్వంగా నిలిపింది గులాబీ జెండా అని, బిఆర్‌ఎస్ పార్టీ 25 వసంతాల రజతోత్సవాలను విజయవంతం చేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ కోరారు. శుక్రవారం గోదావరిఖని మార్కండేయకాలనీలో బిఆర్‌ఎస్ లక్ష్మీ నగర్ పట్టణ కమిటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్‌ఎస్ రజతోత్సవం సభకు రామగుండం నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. పార్టీ లక్ష్మీ నగర్ ప్రాంత అధ్యక్షుడు నూతి తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో సీనియర్ నాయకులు నడిపెల్లి మురళీధర్‌రావు, నాయకులు చల్లా రవీందర్‌రెడ్డి, ఆడప శ్రీనివాస్, రామోజీ మహేష్, నారాయణదాసు, మారుతి, రాచకొండ శ్రీనివాస్, గాలి లింగన్న, కాగితం శ్రీనివాస్, గుర్రం పద్మ, మంజుల భాను, ఐల్ల నాగరాజు, బొడ్డు స్వామి, నాగరాజు, సంజీవ్, సురేష్ కాగితం, గూటం కొమురయ్యలు, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల వల్ల అన్నదాతల ఆక్రోదనలు



**ప్రజాపక్షం / ముస్తాబాద్ :** అకాల వర్షం కురవడంతో అన్నదాత పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ప్రకృతి సృష్టించిన భీభత్సం రైతులపాలిట శాపంగా మారింది. ముస్తాబాద్ మండలంలో మొర్రాయిపల్లి, మద్దికుంట పలు గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి దాదాపు 15 ఎకరాల్లో వరి పంట నేలకొరిగింది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం గాలి దుమారం భీభత్సానికి విద్యుత్ స్థంభాలు విరిగి నేలకొరిగాయి. మామిడి తోటలో మామిడి కాయలు పూర్తిగా నేలరాలిపోయాయి. కొనుగోలో కేంద్రాల్లో పోసిన వరి ధాన్యం తడిసి ముద్దయింది. తడిసన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## రాజన్న అడుగుజాడల్లో 'ఆది'



**ప్రజాపక్షం /చందుర్తి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అనుచరుడు ప్రభుత్వ విప్ , వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలతో మమేకం అవుతూ మండల ప్రజల ప్రేమాభిమానాలు చూరగొంటున్నారు .ఆనాడు దివంగత వైఎస్ రాష్ట్రమంత పాదయాత్ర ప్రజల కష్టసుఖాలు నేరుగా చూసి చేలించిపోయారో,అదే మాదిరిగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఉదయం నిద్ర లేచింది మొదలు నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజల కష్టసుఖాలలో పాలు పంచుకుంటున్నారని అన్నారు.ఎమ్మెల్యే హోదాలో ఉన్నా 'అన్నా' అని పిలువగానే ఆప్యాయతతో పలుకుతూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు.ఎన్నికల సమయం లో చెప్పినట్టుగా ఎమ్మెల్యే పదవిని హోదాలా కాకుండా బాధ్యతగా స్వీకరించి సేవ చేస్తున్నాడని మండల ప్రజలు కొనియాడుతున్నారు.ఆపదలో ఉన్నా పేదలకు ఎల్‌ఓసి లు మంజూరి చేయడం , సిఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరి, ఇలా ఇంకెన్నో చేస్తునే ప్రతి ఒక్కరిని పేరుతో ప్రేమగా పలకరించడం తో ఆది ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంటున్నారు. ప్రజల మనసులు దోచుకొని వారి ప్రేమ, ఆప్యాయత అనురాగాలు దాచుకుంటున్నారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.మనలో ఒకడు మన ఇంటి బిడ్డ పదవిలో ఉంటే అభివృద్ధి ఎలా ఉంటుదో ఆది ని చూస్తే స్పష్టమవుతుందన్నారు.ఎములవాడ ఎందుకో ఎనకబడింది అని నినదించిన ఆది వేములవాడ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.ఆనాడు ఏ పదవి లో లేకపోయిన వైఎస్ తో ఉన్న ప్రత్యేక అనుబంధం తో నిధులు తీసుకువచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేసిన ఆది తాను గెలిచినప్పటి నుండి నియోజకవర్గానికి ఎన్నో నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు ప్రారంభించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వేములవాడకు తీసుకువచ్చి నిధులు మంజూరి తో వేములవాడ ఆలయ అభివృద్ది దోహదపడ్డారు.రాష్ట్రంలో వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచడానికి ఆది చేస్తున్న కృషి అనిర్వచనీయమని,ప్రజా నాయకుడు ఆది మంత్రి పదవిని పొంది రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలని మండల ప్రజలకు కోరుతున్నారు.

## ‘వన్ నేషన్ వన్’ ఎలక్షన్‌పై అవగాహన



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** దేశంలో లోక్‌సభకు రాష్ట్రాలలోని శాసనసభలకు ఒకే సారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఎన్నికల ఖర్చు తగ్గి భారం తగ్గుతుందని ఈ విషయమై అందరికి అవగాహణ కల్పించేందుకు అవగాహణ కార్యక్రమాలను బిజెపి నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో వాకర్స్‌ని కలిసి వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ, దేశంలో ప్రజలపై భారం తగ్గించి సమయం వృధా కాకుండా ఉండటానికి ఒకే సారి దేశవ్యాపితంగా ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. వన్ నేషన్ ఎలక్షన్ వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించడం కోసం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ దుర్గం అశోక్, కో కన్వీనర్ తులా ఆంజనేయులు, బిజెపి పట్టణ అధ్యక్షుడు అమిరిశెట్టి రాజ్‌కుమార్, పట్టణ కన్వీనర్ ఆకుల అశోక్ వర్ధన్, కో కన్వీనర్ బోయిని హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు




**ప్రజాపక్షం /మాక్లూర్ :**మాక్లూర్ మండలం చిక్లి గ్రామంలో త్రినేత్ర యూత్ సభ్యులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ వేసవి కాలంలో గొంతు ఎండిపోతుంటుంది, చుక్క నీటి కోసం అల్లాడిపోతుంటాం, ఇక రోడ్డుపైకి వస్తే మండుటెండలో దాహార్తి వేధిస్తూ ఉంటుంది. అలాంటి వారి వసరాలను గుర్తించి తమ సామాజిక బాధ్యతగా గుర్తెరిగి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వారన్నారు. గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు యూత్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో త్రినేత్ర యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం /నస్పూర్ :**శ్రీ సరస్వతి శిశు మందిర్ కృష్ణ కాలనీలో 1998 నుండి 2007 వరకు గల పది సంవత్సరాలలో చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. పది బ్యాచ్‌ల విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పదేళ్ల తమ పాఠశాల జ్ఞాపకాలను ఒకరితో ఒకరు పంచుకుంటూ ఆనందంతో మునిగిపోయారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఆచార్యులు రఘునందన్ రావు మాట్లాడుతూ శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలు సంస్కృతికి నిలయాలని, ఇక్కడ విద్యను అభ్యసించిన విద్యార్థులు సమాజంలో, సంస్కృతిని కాపాడటానికి ముందుంటారని తెలిపారు.కార్యక్రమంలో గురువులు తదితరులు పాల్గొన్నారు.

## సమయానికి అనుగుణంగా విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

### డిఎస్ఒ మధుకర్




**ప్రజాపక్షం /ఆసిఫాబాద్ :**విద్యార్థులు కాలానికి అనుగుణంగా నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని డిఎస్ఒ మధుకర్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆవరణలో అటల్ టింకరింగ్ ల్యాబ్ ఆధ్వర్యంలో 5 రోజుల పాటు నిర్వహించే సామాజిక అభివృద్ధి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్రంలోని 7 పాఠశాలల నుండి 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్ఒ మధుకర్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీలో ముందుకు వెళ్లాలని, తమ చుట్టూ ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలు అన్వేషించాలని సూచించారు. దీని కోసం ప్రతి ఒక్కరూ టీమ్ వర్క్‌తో పని చేయాలని సూచించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి రాథోడ్ సుభాష్ మాట్లాడుతూ శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో సమ్మర్ క్యాంప్‌కు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను ఆహ్వానించడం ద్వారా సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు చిలువేరు వెంకటేశ్వర్, పాఠశాల కార్యదర్శి వేణుగోపాల్, నాగుల శ్రీనివాస్, భోగ మధుకర్, జంజిరాల శ్రీనివాస్, ఇరుకుల్ల శ్రీనాథ్, కట్కూరి స్వాతి, మెంటర్ సాయికృష్ణ, పోలేపల్లి రాజశేఖర్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు పి. దేవభూషణం, రాధా కృష్ణ చారి, ల్యాబ్ ఇంచార్జీ శ్రీకాంత్, ప్రధానాచార్యులు గుండేటి కోటేశ్వర రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ల్యాప్‌టాప్‌ను తిరిగి అప్పగించిన ఆర్‌టిసి సిబ్బంది



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :**ఆర్‌టిసి బస్సులో ప్రయాణం చేసి పోగొట్టుకున్న ప్రయాణికుడి ల్యాప్‌టాప్‌ను సిబ్బంది తిరిగి అతనికి అప్పగించిన ఘటన ఆసిఫాబాద్ డిపోలో చోటుచేసుకుందని సిబ్బంది తెలిపారు. ఆర్‌టిసి సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. ఆసిఫాబాద్ డిపోకు చెందిన లహరి బస్సు ఈ నెల 17న హైదరాబాద్ నుంచి కాగజ్‌నగర్‌కు వస్తుండగా ప్రయాణికుడు అజయ్ కుమార్ తన వెంట తెచ్చుకున్న ల్యాప్ టాప్ ఉన్న బ్యాగును బస్సులోనే మర్చిపోయి కాగజ్‌నగర్ బస్టాండ్‌లో దిగిపోయారు. అనంతరం బ్యాగు కనిపించకపోవడంతో వెంటనే ఆసిఫాబాద్ డిపోకు వచ్చి సమాచారం అందించారు. ప్రయాణికుడి ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ భారతి (ట్రాఫిక్ ఇంచార్జి), కానిస్టేబుల్ విజయలక్ష్మి , డ్రైవర్ సహకారంతో బస్సును పరిశీలించగా ల్యాప్‌టాప్ బ్యాగును గుర్తించారు. అన్ని ధ్రువీకరణల అనంతరం బ్యాగును ప్రయాణికుడు అజయ్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా ప్రయాణికుడు ఆర్‌టిసి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డ్రైవర్ నిజాయితీని డిపో అధికారులు అభినందించారు.

## పర్యావరణ పరిరక్షణకు ఈ బైకులు అవశ్యం

### పోలీసు కమిషనర్ సాయి చైతన్య




**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్:** పర్యావరణ పరిరక్షణకు ఈ బైక్స్ (ఎలక్ట్రిక్ బైకులు) ఎంతగానో దోహదం చేస్తాయని నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయి చైతన్య అన్నారు. శుక్రవారం ఉదయం ముబారక్‌నగర్, ఆర్మూర్ రోడ్డులో ఎన్ఎస్‌కె ఎంటర్ ప్రైజెస్ ఎలక్ట్రిక్ బైకుల షోరూంను ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా భూ ఉష్ణోగ్రత పెరిగిపోతుందని, అటువంటి పరిస్తితులలో అధిక కాలుష్యం ఇవ్వని సోలార్, విద్యుత్ వాహనాలు వంటివి వినియోగించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు అవరోధం కల్పిస్తున్న అధిక కాలుష్యాన్నిచ్చే పెట్రోల్, డీజిల్ వంటి వాహనాల వినియోగం తగ్గాలన్నారు. ఎన్ఎస్‌కె ఎంటర్ ప్రైజెస్ యజమాని మీర్జా సోహెల్ అహ్మద్ బేగ్ మాట్లాడుతూ ఎలొస్కో ఎలక్ట్రిక్ స్కూటర్స్ (విద్యుత్ వాహనాలు) ఢిల్లీ ప్రధాన కేంద్రంగా కంపెనీ ఉందని అన్నారు. ఈ కంపెనీ విద్యుత్ వాహనాలు ఏడు విభాగాల్లో లభ్యమవుతాయని అన్నారు. కనిష్ట వాహనం ధర రూ. 46 వేల 725 మొదలుకొని గరిష్ఠ ధర రూ. 80 వేల 850 వరకు ఉన్నటువంటి ఏడు రకాల వాహనాలు లభ్యమవుతాయన్నారు. ఏటోరక్యూ అనే విద్యుత్ వాహనాలు మూడు కొన్నట్లయితే లక్ష రూపాయలకే ఇస్తున్నట్టు ఇది నిజామాబాద్ ప్రజలకు గొప్ప అవకాశం అన్నారు. ఈ వాహనాలను ఆరు గంటల చార్జింగ్‌తో సుమారు 80 కి.మీ. నుండి 90 కి.మీ. వరకు మైలేజ్ ఇస్తుందన్నారు. మొదటి వాహనాన్ని పోలీసు కమిషనర్ చేతుల మీదుగా మీర్జా అశ్వక్ బేగ్ ఖరీదు చేసి సిపి చేతుల మీదుగా వాహనం కీని అందుకున్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ పోలీసు కమిషనర్ రాజా వెంకట రెడ్డి వాహనాల పనితీరును వాటి సర్వీసు తదితర విషయాలను సోహెల్ అహ్మద్ నుండి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అర్బన్ సిఐ సురేష్ కుమార్, షరీఫ్, ఎస్‌బిఐ శ్రీశైలం గౌడ్, మీర్జా అల్తాఫ్ బేగ్ నేహా ఫాతిమా, వాసిం హైమద్, మీర్జా కాశీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## జెఇఇ మెయిన్ ఫలితాల జాప్యంపై యుఎస్ఎఫ్ఐ ఆగ్రహం

**ప్రజాపక్షం / మంచిర్యాల :** జెఇఇ మెయిన్ ఫలితాల వెల్లడిలో జాతీయ పరీక్షల మండలి (ఎన్‌టిఎ) లక్షలాది మంది విద్యార్థులతో ఆటలాడుతోందని, దీనికి కారకులైన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని యుఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చెవుటు మల్లేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మంచిర్యాలలో జరిగిన యుఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురువారం సాయంత్రం 6 గంటలకు జెఇఇ మెయిన్ తుది విడత పేపర్ 1 ఫైనల్ కీ ని విడుదల చేసిన ఎన్‌టిఎ గంటలోనే దానిని వెబ్‌సైట్ నుంచి తొలగించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీని వెనుక ఉన్న కారణాలను ఎందుకు స్పష్టంగా వెల్లడించలేదని ప్రశ్నించారు. ఎన్‌టిఎ నిర్లక్ష్య వైఖరి ఫలితంగా ర్యాంకుల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర అయోమయానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 17వ తేదీ నాటికి ర్యాంకులు విడుదల చేస్తామని చెప్పినప్పటికి, ఎన్‌టిఎ ఇలా వ్యవహరించడం సరికాదని, గతంలో జనవరిలో జరిగిన జెఇఇ మెయిన్ తొలి విడతలో 10 షిఫ్ట్‌లకు సంబంధించిన ప్రాథమిక, తుది విడత కీ మధ్య 13 సమాధానాలను మార్చడం, అందులో ఆరు ప్రశ్నలను తొలగించడం వంటి తప్పిదాలను గుర్తు చేశారు. అదే తరహాలో ఈసారి తుది విడతలో కూడా 10 షిఫ్ట్‌లలో 12 సమాధానాలు మారాయని, ఒక ప్రశ్నను తొలగించారని ఆందోళన వ్యక్తం చేశారు.

## వడ్లు శుభ్రపరిచే యంత్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్



**ప్రజాపక్షం/బాన్సువాడ :**బాన్సువాడ పట్టణంలోని మార్కెట్ కమిటి ఆవరణలో శుక్రవారం మార్కెట్ కమిటి ఛైర్‌పర్సన్ మంత్రి అంజవ్వ గణేష్ వడ్లు శుభ్రపరిచే యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద బాన్సువాడ, బీర్కూర్, ఎల్లారెడ్డి, భిక్కనూరు మార్కెట్ కమిటిలకు పైలట్ ప్రాజెక్టు వడ్లను శుభ్రపరిచే యంత్రాలను కేటాయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డిఎంఓ రమ్య, పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి గణేష్, కార్యదర్శి నరేందర్, డైరెక్టర్ నందు, రైతులు రఫీక్, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## మండు వేసవిలో మజ్జిగ పంపిణీ




**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలలో పలు రకాల సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న మంచిర్యాల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఐబి చౌరస్తాలో మజ్జిగ పంపిణీ చేపట్టారు. గత 32 రోజులుగా మంచిర్యాల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఐబి చౌరస్తాలో పెరుగుతున్న ఎండ నుండి అత్యవసర పరిస్థితుల్లో బయటకు వస్తున్న ప్రజలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల కోసం నిరాటంకంగా వాసవిక్లబ్ స్వచ్ఛంద సంస్థ ఈ మజ్జిగ పంపిణీ నిర్వహిస్తుంది. వాసవిక్లబ్‌తో పాటు వాసవి వనితి క్లబ్ ఆధ్వర్యంలో కూరగాయల మార్కెట్ ఏరియాలో, విజయం టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మోర్ మార్కెట్ ముందు కూడా మజ్జిగను పంపిణీ చేస్తున్నారు. మజ్జిగ పంపిణీ కేంద్రాలతో పాటు ప్రజలు వేసవికాలం సందర్భంగా చల్లటి నీటిని కూడా ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమాలలో ప్రోగ్రాం ఛైర్మన్ పడకంటి శ్రీనివాస్, వాసవిక్లబ్ రీజియన్ ఛైర్మన్ కేశెట్టి వంశీకృష్ణ, క్లబ్ అధ్యక్షుడు కొత్త సురేందర్, కార్యదర్శి చిలువేరు మహేష్, కోశాధికారి రాచకొండ సత్యనారాయణ, జిల్లా అధికారి వుత్తూరి రమేష్, సభ్యులు చందూరి ప్రభాకర్, తోట రాజయ్య, నలుమాసు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ నుంచి ఉపాధి కూలీలకు రక్షణ



**ప్రజాపక్షం /జన్నారం :**ఉపాధి హామీ కూలీలు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఒఆర్ఎస్ తీసుకోవాలని జన్నారం మండల హెల్త్ సూపర్వైజర్ టి. రాంబాబు సూచించారు. శుక్రవారం జన్నారం మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఎండలు తీవ్రంగా ఉండటంతో డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉండేందుకు తగు సూచనలు చేశారు. అనంతరం వారికి ఒఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పని చేసే సమయంలో తగినంత నీరు త్రాగాలని, పని మధ్యలో విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# వ్యాన్, ఆటో ఢీ..
# ఒకరు మృతి

**ప్రజాపక్షం/ దండేపల్లి :** దండేపల్లి మండలం ముత్యంపేట బస్టాండ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కొర్విచెల్మ గ్రామానికి చెందిన కొట్టె చంద్రయ్య (49) మృతి చెందగా, కిలిశెట్టి రాజు అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయని దండేపల్లి ఎస్ఐ తహ సినోద్దీన్ తెలిపారు. పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, కొట్టె చంద్రయ్య ఆటోలో లక్షెట్టి పేటకు వెళ్లి ప్రయాణికులను తీసుకుని తిరిగి వస్తుండగా ముత్యంపేట బస్టాండ్ సమీపంలో ఎదురుగా వస్తున్న కోళ్ల వ్యాన్ ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ కొట్టె చంద్రయ్య తలకు, కాళ్లకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటోలో ప్రయాణిస్తున్న కిలిశెట్టి రాజుకు ఎడమ కాలుకు, తలకు తీవ్ర గాయాల య్యాయి. మృతుని తల్లి బుచ్చవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తహసినోద్దీన్ వెల్లడించారు. ఫోటో రైటప్ 18 ఎంసిఐ 06 ఎ : కోర్టు ఆర్డరును చూపుతున్న దృశ్యం

# మావోయిస్టులకు వ్యతిరేకంగా కోటపల్లిలో పోస్టర్లు

ఆదివాసీల హక్కులను హరిస్తున్నారని హెచ్చరిక

**ప్రజాపక్షం/ కోటపల్లి / మంచిర్యాల క్రైం :** మావోయిస్టులు ఆదివాసీల హక్కులను హరిస్తున్నారని, వా రి జీవనాధారాలను నాశనం చేస్తున్నారని తెలంగాణ ఆదివాసీ యువజన సంఘం ఆరోపించింది. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలంలోని పంగిడి సోమారం, నక్కలపల్లి, వెంకపల్లి గ్రామాల్లో శుక్రవారం వెలిసిన పోస్టర్ల ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. మావోయిస్టులు తమకు అనుకూలంగా లేని నాయకులను హత్య చేయడం, బాంబులు పెట్టడం ద్వారా ప్రజల మధ్య భయం పెంచుతున్నారని, అటవీ ప్రాంతాల్లో బాంబులు పెట్టి మూగజీవాలను కూడా చంపుతున్న మావోయిస్టులకు ఇక మా మద్దతు ఉండదని, తాము వారిని పూర్తిగా తిరస్కరిస్తున్నామని ఆ పోస్టర్లలో స్పష్టం చేశారు.

ఈ తరహా పోస్టర్లు భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో కూడా వెలిసినట్లు సమాచారం. ఆదివాసీ ప్రాంతాల్లో మావోయిస్టులపై వ్యతిరేకత పెరుగుతోందని ఈ ఘటనలు స్పష్టం చేస్తున్నాయి. పోస్టర్లు వెలిసిన గ్రామాల్లో పోలీసులు దృష్టి సారించారు. విషయంపై కోటపల్లి పోలీస్ స్టేషన్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీరాంపూర్‌లో ప్రమాదకరంగా నీటి గుంత

తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికుల ఆందోళన



**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ ప్రాంతంలోని వాటర్ ట్యాంక్ ఏరియాలో ఓపెన్ జిమ్ సమీపంలో నీటి ట్యాంకు నిర్మాణం కోసం తవ్విన గుంత ప్రమాదకరంగా మారిందని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేసవి సెలవులు కావడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో పిల్లలు అధిక సంఖ్యలో జిమ్‌కు వస్తుండటంతో, ప్రమాదవశాత్తు నీటితో నిండిన గుంతలో పడితే పరిస్థితి ఏమిటని వారు ఆవేదన చెందుతున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వాటర్ ట్యాంక్ ప్రాంతంలో కొత్త నీటి ట్యాంకు నిర్మాణం కోసం కొంత కాలం క్రితం పెద్ద గుంత తవ్వారు. అయితే, పనులు ముందుకు సాగకపోవడంతో ఆ గుంత అలాగే ఉండిపోయింది. ఇటీవల కురిసిన వర్షాలకు ఆ గుంత నీటితో నిండిపోయింది. ఓపెన్ జిమ్ సమీపంలో ఉండటంతో వ్యాయామం కోసం వచ్చే పిల్లలు ఆడుకుంటూ ప్రమాదవశాత్తు గుంత వద్దకు వెళ్లే అవకాశం ఉంది. ఎలాంటి రక్షణ చర్యలు లేకపోవడంతో ప్రమాదం జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. మా పిల్లలు ఉదయం సాయంత్రం జిమ్‌కు వెళ్తారు. ఇక్కడ పెద్ద గుంత నీటితో నిండి ఉంది. కనీసం చుట్టూ కంచె కూడా లేదు. ఒక క్షణం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదం జరగవచ్చని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ గుంతను పూడ్చాలి లేదా ట్యాంకు నిర్మాణ పనులు పూర్తి చేయాలని, పిల్లల ప్రాణాలంటే లెక్కలేదా..? అని ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రాంతంలో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతుందని, దీనివల్ల రాత్రి వేళల్లో ఆ ప్రాంతం మరింత ప్రమాదకరంగా మారుతోందని స్థానికులు చెబుతున్నారు. గుంత సరిగ్గా కనిపించకపోయే అవకాశం ఉండటంతో ప్రమాదం జరిగే సూచనలు ఎక్కువగా ఉన్నాయి. ఎలాంటి ప్రమాదాలు జరగకముందే సంబంధిత మున్సిపల్ అధికారులు లేదా నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని లేదా ప్రమాదకరంగా మారిన గుంతను పూడ్చివేయాలని స్థానికులు ముక్తకంఠంతో కోరుతున్నారు. ఈ విషయంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# హరే కృష్ణ బలరామ మందిరం నిర్మాణం చేసి తీరతాం

సిస్కో ఇన్ఫ్రా డెవలపర్స్ స్పష్టీకరణ



**ప్రజాపక్షం/చెన్నూరు :** ఎన్ని బురదజల్లే ప్రయత్నాలు చేసినా న్యాయమే గెలిచిందని, రాష్ట్రంలో ఎక్కడా కానరాని విధంగా అద్భుతమైన హరే కృష్ణ బలరామ మందిరం నిర్మాణం చేసి తీరతామని సిస్కో ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ, శ్రీ కృష్ణ బలరాం టౌన్ షిప్ నిర్వాహకులు స్పష్టం చేశారు. గత రెండు నెలల క్రితం భీమారం మండల కేంద్రంలో చేపడుతున్న హరే కృష్ణ బలరామ మందిరం నిర్మాణాన్ని అడ్డుకునే లక్ష్యంతో భీమారం పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసిన కేసును చెన్నూరు కోర్టు విచారణ అనంతరం కొట్టివేసిందని తెలిపారు. జడ్డి తోటలో తాము ఏర్పాటు చేయనున్న 85 ఎకరాల వెంచర్‌లో 5 ఎకరాల స్థలంలో ఆలయ నిర్మాణం చేపడుతున్నామని వారు వెల్లడించారు. ఆలయ నిర్మాణాన్ని అడ్డుకోవడం కోసమే కొంతమంది తమ వెంచర్‌పై తప్పుడు ఆరోపణలు చేసినప్పటికీ, తమ కష్టమర్లకు న్యాయమైన ప్లాట్ల అమ్మకాలు చేయాలనే తమ సంకల్పమే నేడు తమను నిలబెట్టిందని వారు హర్షం వ్యక్తం చేశారు. గత కొంత కాలంగా తమపై అసత్య ఆరోపణలు ఎదురైనప్పటికీ తమపై తమ కష్టమర్లు, ఏజెంట్లు నమ్మకం కోల్పోలేదని, వారి నమ్మకమే తమకు బలాన్ని ఇచ్చి నేడు తమను విజయం దిశగా నడిపించిందని, ఆలయ నిర్మాణం చేపట్టడానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా చేసిందని వెంచర్ నిర్వాహకులు పేర్కొన్నారు. కొద్ది రోజుల్లోనే ఆలయ నిర్మాణాన్ని అన్ని రకాల ప్రభుత్వ అనుమతులతో పూర్తి చేస్తామని, అలాగే డిటిసిపి అనుమతులతో వెంచర్ యొక్క అభివృద్ధి పనులు చేస్తామని తెలుపుతూ, అంతవరకు ఆలయ నిర్మాణంపై వస్తున్న అపోహలు వీడి హరే కృష్ణ బలరామ మందిర నిర్మాణానికి తమకు సహకరించాలని నిర్వాహకులు కోరారు.

# నూతన అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ..

ప్రజాపక్షం/లోకేశ్వరం : లోకేశ్వరం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ఏర్పాటు కోసం భూమి పూజ చేసిన ఉమ్మడి అదిలాబాద్ మాజీ జిల్లా చైర్మన్ లోలం శ్యామ్ సుందర్ కిష్టాపూర్ గ్రామ డాక్టర్ దేవేందర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు మండల నాయకులు పాల్గొని భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సౌజన్య కపిల్ పిఎసిఎస్ డైరెక్టర్ సుధీర్ రెడ్డి బండి ప్రశాంత్ మండల అంబేద్కర్ సంఘ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ, బిస్కెట్ల పంపిణీ



**ప్రజాపక్షం/ తాండూర్ :** తాండూరు మండల కేం ద్రంలోని గోపాల్ నగర్ గ్రామ శివారులో గల మల్ల న్న గుట్ట అటవీ ప్రాంతం వద్ద జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేస్తున్న సుమారు నాలుగు వందల మంది ఉపాధి హామీ కూలీలకు బిఆర్ఎస్ నాయకులు ఎలుక రాంచందర్ ఆధ్వ ర్యంలో మజ్జిగ ప్యాకెట్లు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎలుక రాంచందర్ మాట్లాడుతూ వేసవి కారణంగా వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఉపాధి హామీ కూలీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దత్తాత్రేయరావు, పెర్క రాజన్న, చింటూ, బండి సత్యనారాయణ, బాబు ఖాన్, బండి సంతోష్, కొల్లూరి తిరుపతి, ఉప్పుల సంతోష్, సంగర్స్ దినేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నా కూడా నిర్లక్ష్యం

ప్రజాపక్షం/ముధోల్ : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించడంలో విఫలమవుతున్నారు.వాహనదారులు పాటించాల్సిన నిబంధనలపై పోలీసులు పదేపదే అవగాహన కల్పిస్తున్న వాహనదారులు ట్రాఫిక్ నియమాలను అమలు చేయక ప్రాణాలపై తెచ్చుకుంటున్నారు.శుక్రవారం విట్టోలి గ్రామం వైపు వెళ్ళే రోడ్డుపై ప్రమాదం జరగడానికి కారణం డ్రైవర్ మద్యం మత్తులో ఉండడం.ఇలా అనేక నియమాలను వాహనదారులు పాటించక ప్రమాదం ముంగిట్లో పడుతున్నారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం,మైనర్ పిల్లలు వాహనాలు నడపడం,మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం ఇలా ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వారి ప్రాణాలకే ముప్పని పోలీసులు సూచిస్తున్న వాహనదారుల్లో మార్పు రాకపోవడం శోచనీయం.రోజు ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి వాహనదారుడు రోడ్డు నియమాలను పాటిస్తూ తమ ప్రాణాలను కాపాడుకుంటూ ఇతరులకు ప్రమాదం వాటిల్లకుండా చూడాలి.

# ప్రయాణికుల మర్యాద దినోత్సవం

పువ్విచ్చి స్వాగతం పలికి ఆర్టీసీ..



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : పువ్విచ్చి స్వాగతం పలికి ఆర్టీసీలో ప్రతి నెల మూడవ శుక్రవారం ను ప్రయాణికుల మర్యాద దినోత్సవం జరుపుకుంటారు.ఇటీవలే బదిలీ పై వచ్చిన డిపోమేనేజర్ కే.పండరి నిర్మల్ బస్టాండ్ లో గల ప్రతి బస్సులో ఎక్కుతూ అందరిని పలకరిస్తూ గులాబీ పువ్వు ఇచ్చి మీరు మన ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్నందులకు మీకు శుభాకాంక్షలు అని తెలుపుతూ ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం సురక్షితం,సుఖవంతం,శుభప్రదం ఇలాగే మీరు మీ బంధు మిత్రులు ఆర్టీసీ బస్సుల లోనే ప్రయాణించాలని కోరారు.అలాగే ప్రతి ప్రయాణికులకు కీ చైన్ లు అందచేశారు.కీ చైన్ లో ఒక వైపు తెలంగాణ రాష్ట్ర రవాణ సంస్థలోగో మరో వైపు క్యూఆర్ కోడ్ ఉంది.ఈ క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే ఆర్టీసీ అందిస్తున్న పది రకాల సేవలు కనబడతాయని పేర్కొన్నారు.స్కాన్ చేసి ఇన్ స్టాల్ చేయండి.మీరు ప్రయాణించవలసిన బస్సు ఎప్పుడొస్తుంది.ఎక్కడి వరకు వచ్చింది.అని తెలిపే గమ్యం ఉంటుందని మీరు గమ్యం అప్ ను మీ మొబైల్ లో ఇన్ స్టాల్ చేసుకొండి ఆర్టీసీ బస్సులు ఎక్కడి నుండి ఎక్కడికి వెళ్లాలన్న సమాచారం దొరుకుతుంది.అలాగే టికెట్ బుకింగ్ చేసే విధానం బుకింగ్ అప్ కూడా ఇందులో ఆయిందుపరిచారు.మీరు టికెట్ ను ఆర్టీసీ అప్ ద్వారా ఫోన్ లోనే టికెట్ బుక్ చేసుకోవచ్చు,ఆర్టీసీ ప్రవేశ పెడుతున్న పథకాలు కొత్త బస్సులు అద్దె బస్సులను తెలిపే వివరాలను ట్విట్టర్,వాట్స్ అప్,పేస్ బుక్,ఇన్‌స్టా గ్రామ్,బస్ పాస్ కు సంబందించిన అన్ని వివరాలు ఉంటాయని ప్రయాణికులందరూ ఈ క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసుకొని ఇన్ స్టాల్ చేసుకోవాలని సూచించారు.ఆర్టీసీ సిబ్బంది చే గులాబీ పువ్వులు కీ చైన్ లు ఇప్పించారు.కార్యక్రమములో అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్,అసిస్టెంట ఇంజనీర్(ఎమ్) నవీన్ కుమార్,స్టేషన్ మేనేజర్ ఏఆర్ రెడ్డి,వి.జిరెడ్డి,కంట్రోలర్లు కండక్టర్ డ్రైవర్లు పాల్గొన్నారు.

# ప్రేమ్ సాగర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/సోన్ :** మండల కేంద్రానికి చెందిన అష్టం ప్రేమ్ సాగర్ ఇటీవల దుబాయిలో హత్యగావించబడ్డాడు,ఈ విషయమై బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంబంధిత అధికా రులు, విదేశాంగ శాఖ అధికారులతో మాట్లాడి మృత దేహాన్ని స్వదేశానికి తీసుకువచ్చేదిశగా చర్యలు చేపట్టారు.కాగా నేడు సోన్ మండల కేంద్రంలో అష్టం ప్రేమ్ సాగర్ కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ,సంతాపం తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## ప్రభుత్వం రైతులకు ఆర్థికంగా అభివృద్ధి చేస్తుంది. ఃఎమ్మెల్యే..

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డుతో పాటు సత్తెనపల్లి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు.రైతులందరూ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని,ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ,రైతులకు ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తోందని తెలిపారు.అదేవిధంగా ఖానాపూర్ పట్టణం రాజీవ్ నగర్ కాలనికి చెందిన కిశోర్ సింగ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి 10,000 ఆర్థిక సహాయం అందజేశారు.వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్భూషణ్,వైస్ చైర్మన్ మజీద్,మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం,కావలి సంతు,మండల అధ్యక్షుడు దయానంద్,పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్,అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ధర్పల్లి మండలంలోని హోన్నాజీపేట్ గ్రామంలో ఇటీవల విషపు నీరు తాగి సుమారు 70 గోర్లు మరణించిన బాధిత కుటుంబానికి 22 వేల ఆర్థిక సాయం అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్మూర్ చిన్నబాల్‌రాజ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నష్టపోయిన బాధితునికి ఆర్థిక సాయం అందజేశారు. అందజేసిన వారిలో చిన్నబాల్‌రాజ్, జనార్ధన్‌రెడ్డి, రవి, సుభాష్‌రెడ్డి, సంతోష్, మంగిత్యానాయక్, శ్రీనివాస్, సుదర్శన్, రమేష్‌నాయక్, మురళి, రాజేందర్ ఉన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం..

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** సారంగాపూర్ వ్యవసాయ మార్కెట కమిటీ చైర్మన్ అబ్దుల్ ఆది ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో భూభారతి చట్టం అమల్లోకి వచ్చినందుకు ముఖ్యమంత్రి కి మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఒక్కొక్కటి అమల్లోకి వస్తున్నాయి అని ఏప్రిల్ 14,2025 అంబేద్కర్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూభారతి చట్టం అమల్లోకి తెచ్చారని,కాంగ్రెస్ పార్టీ పేదల ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్క పథకాన్ని అమలు చేస్తూ ముందుకు సాగుతున్నది భూ భారతి చట్టం అమలులోకి రావడం వాళ్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శంకర్ రెడ్డి,మార్కెట్ డైరక్టర్లు పోతారెడ్డి,సుభాష్



రెడ్డి,అహ్మద్ ముక్తార్,సాదప్రశాంత్,నాగోరావ్,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగం భోజ గౌడ్,ప్రధాన కార్యదర్శి ముత్యం రెడ్డి.కాంగ్రెస్ పార్టీ సారంగాపూర్ మండల సోషల్ మీడియ కొ ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్,యూత్ కాంగ్రెస్ ఉపధ్యక్షుడు సుమన్ మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ లో

## ఉత్తమ స్థానంలో నిలిచిన పెంబి బ్లాక్

**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా ఎంపికైనా నిర్మల్ జిల్లా పెంబి బ్లాక్ జాతీయ స్థాయిలో 4వ ర్యాంక్,3వ జోన్ 2వ స్థానంలో నిలిచినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.భారత ప్రభుత్వ ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్(ఎబిపి) కింద పెంబి బ్లాక్ అక్టోబర్ నెల నుండి డిసెంబర్ 2024 త్రైమాసికానికి మొత్తం 500 బ్లాక్ లలో ర్యాంకింగ్స్‌లో జాతీయ స్థాయిలో 4వ ర్యాంక్,3వ జోన్ లో 2వ ర్యాంక్‌ను సాధించిందన్నారు.దీంతో పెంబి బ్లాక్ అభివృద్ధి కోసం 1 కోటి రూపాయల అవార్డును కూడా సాధించిందన్నారు.ఇది ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు.విద్య,వైద్యం,ఆరోగ్యం,పోష



కాహారం,వ్యవసాయం,సామాజిక అభివృద్ధి,ప్రాథమిక మౌలిక సదుపాయాలు వంటి కీలక రంగాలతో సహా,40 రంగాల పనితీరు సూచికల ఆధారంగా ఈ ర్యాంకింగ్‌లు సాధ్యమైనట్లు తెలిపారు.జూలై 2024లో నిర్వహించిన సంపూర్ణనాత్ అభియాన్,పనితీరును మెరుగుపరచడంతో కూడా ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమం కీలక పాత్ర షోషించిందన్నారు.అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్,జిల్లా అధికారులు,పెంబి మండలం అధికారులు,ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమ ప్రతినిధి నవీన్ ల కృషి,ప్రజల సహకారంతో ఈ అద్భుతమైన విజయం దక్కిందని కలెక్టర్ అభినందనలు తెలిపారు.

## రాజ్యాధికార సాధనే బీసీలకు అంతిమ లక్ష్యం కావాలి



**ప్రజాపక్షం/పిట్లం:** రాజ్యాధికార సాధనే బీసీలకు అంతిమ లక్ష్యం కావాలని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్ అన్నారు. దేవునిపల్లిలో సెక్రెటరి గండి వీరేంధర్‌గౌడ్ నేతృత్వంలో మున్నూరుకాపు సంఘ భవనంలో ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రతిపాదిస్తున్న సామాజిక న్యాయానికి, రాష్ట్రంలో అమలవుతున్న సామాజిక న్యాయానికి ఏ మాత్రం పొంతన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యాధిక జనాభ కలిగిన బీసీలకు దక్కాల్సిన 42 శాతం అవకాశాలను 4 శాతం జనాభ ఉన్న ముఖ్యమంత్రి సామాజిక వర్గం వారికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న రాజకీయ పరిణామాలను క్షేత్రస్థాయి స్థితిగతులను ముఖ్య నాయకులు విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వైద్య రాజ గోపాల్, మహిళా సభ్యురాలు జంగోని స్వరూప, ఉత్తర తెలంగాణ ఇంచార్జ్ బుర్ర కుమార్‌గౌడ్, మహబూబాబాద్ జిల్లా ప రధాన కార్యదర్శి కొడపుగంటి శ్రీధర్, కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ సూర్య మల్లేష్, బీసీ నాయకులు చింతల శంకర్, సోషల్ మీడియా ఇంచార్జ్ రాజేంధర్, జుక్కల్ నియోజకవర్గ ఇంచార్జ్ అశోక్‌రాజ్, కోఇంచార్జ్ శ్రీనివాస్ యాదవ్, ఆయా మండలాల నాయకులు అంబదాస్, శ్రీనివాస్, నవీన్, హరినాథ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి.ఃఎమ్మెల్యే

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** రైతులందరూ జొన్నల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలోని అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్‌లో ఎఫ్ఎస్‌సిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.నిర్మల్ నియోజకవర్గంలోని రైతులందరూ ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కనీస మద్దతు ధర 3371/ ఉందని,రైతులందరూ తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని లబ్ది పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్,మెడిసెమ్మ రాజు,ఆకుల కార్తీక్,సుంకరి సాయి,నవీన్,నరేందర్,పద్మాకర్,తో పాటు ధర్మాజీ రాజేందర్,భీమ్ రెడ్డి,రైతులు,మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట్‌లో జొన్న కొనుగోలుకేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/నిజాంసాగర్ః** నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ గ్రామంలో జొన్నల కొనుగోలుకేంద్రాన్ని సొసైటీ చైర్మేన్ నర్సింహారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కొబ్బరికాయ కొట్టి తూకం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలుకేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దళారులను ఆశ్రయిస్తే మోసపోక తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రతి క్వింటాళుకు రూ 3371 మద్దతు ధర కల్పిస్తుందని, 14 శాతం తేమకు మించకుండా ధాన్యాన్ని కొనుగోలుకేంద్రాలకు తరలించి విక్రయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, ప్రజాప్రతినిదులు, రైతులు, సొసైటీ డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

## కల్తీకల్లు, డ్రగ్స్‌పై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని బంజేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో కల్తీకల్లు, డ్రగ్స్ వాడకం వలన కలిగే అనర్థాలు, అనారోగ్య సమస్యలు తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి భీంరావు శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సదస్సుకు ఎక్సైజ్ శాఖ అధికారులు, జిల్లా అధికారులు హాజరవుతున్నారని, గ్రామస్థులు ప ఎద్ద సంఖ్యలో పాల్గొని డ్రగ్స్, కల్తీకల్లు వాడకం, దాని ద్వారా అనర్ధాల గురించి తెలుసుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన తెలిపారు. అవగాహన అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించబడుతుందని, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రాజ్యాంగ పరిరక్షణకే జై భీమ్ జై బాపు జై సంవిధాన్

వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు

నాయిని రాజేందర్ రెడ్డి

**ప్రజాపక్షం/హనుమకొండ :** రాజ్యాంగ పరిరక్షణకే జై భీమ్ జై బాపు జై సమ్మిదాన్ కార్యక్రమం అని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హన్మకొండ 49, 50 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో ప్రకాష్‌రెడ్డి పేట ఆటో స్టాండ్ జంక్షన్ నుండి జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ పాద యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాద యాత్రలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు , నాయకులు,ప్రజలతో కలిసి రాజ్యాంగం పై బీజేపీ చేస్తున్న కుట్రను ప్రజలకు వివరించి చెప్పడం జరిగింది. అనంతరం నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని అనగదొక్కాలని బిజెపి చూస్తున్నదని,ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు మనమంతా కలిసికట్టుగా పోరాడాలని,భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యం అన్నారు. పార్లమెంట్ సాక్షిగా బీజేపీ రాజ్యాంగాన్ని అనగదొక్కాలని చూస్తుందని, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైన ఉందని గుర్తు చేశారు. రాజ్యాంగ రక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలన్నారు. కులాలు, మతల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ బిజెపి రాజకీయ పబ్బం గడుపుతుందని విమర్శించారు. మోడీ మూర్ఖత్వపు పాలులను ప్రజలకు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో బీజేపీకి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. గుజరాత్ లో తఉన్న 60 శాతం మందికి బిజెపిని ఓడించాలని ఉద్దేశంతోనే ఉందని తెలియజేశారు. దేశ ప్రజలకు ప్రేమ పంచాలనే సదుద్దేశంతో రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్నారని వెల్లడించారు. ఈ పోరాటం మనకోసమే కాదు మన భవిష్యత్తు తరాల కోసమని స్పష్టం చేసారు. కాంగ్రెస్ కార్యకర్తలు రాహుల్ గాంధీ సైనికులగా పనిచేసే రానున్న ఎన్నికల్లో ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు.జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమం గ్రామంలోని ప్రతి ఇంటికి చేరే విధంగా కృషి చేయాలని నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజమల్లా రెడ్డి, మహమ్మద్ అఫ్సర్, కార్పొరేటర్లు నెక్కొండ కవిత కిషన్, మానస ఇనుగుల మానసా రాంప్రసాద్, డివిజన్ కోఆర్డినేటర్లు నాయిని లక్ష్మి రెడ్డి బండారి జనార్ధన్ గౌడ్, దొంతి తిరుపతి రెడ్డి, మహమ్మద్ బషీర్, మహమ్మద్ ఫయ్యాజ్, మాజిద్ మిర్జా, రాము, దివ్య, సునీత, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెవాసులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో గత నాలుగు సంవత్సరాల క్రితం గుడిసెలు వేసుకోని జీవనం కొనసాగిస్తున్న నిరుపేదలకు కనీస మౌళిక సదుపాయాలు ప్రభుత్వం కల్పించాలని దళిత రత్న కళ్లెపల్లి ప్రణయ్‌దీప్ డిమాండ్ చేశారు. శుక్రవారం నర్సంపేట పట్టణంలోని పాత తహసీసల్ కార్యాలయంలో ఆవరనలో గుడిసెవాసులు చేస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి 25వ రోజుకు చేరుకున్నాయి. ఈ నిరాహార దీక్షలకు సభాధ్యక్షులుగా డిబిడిపిఎస్ జిల్లా అధ్యక్షుడు జలగంరమేష్‌అధ్యక్షతన వహించగా ముఖ్యఅతిథిగా కళ్లెపల్లి ప్రణయ్‌దీప్ హాజరై మాట్లాడుతూ గడిచిన నాలుగు సంవత్సరాలు సుదీర్ఘ భూపోరాటం గుడిసెల ప్రజల పక్షాన ఉద్యమం కొనసాగిందన్నారు. నిరుపేదలు, గూడు లేని వారికి గూడు కోసం 813 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేయడం జరిగిందని, వారి పక్షాన ఎంఎస్‌పి పార్టీ, డిపిటిపిఎస్ ఉద్యమం చేస్తుందన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ స్పందించి అంబేద్కర్ నగర్ గరీబ్ బస్తి వాసులకు కరెంట్, ఇంటి నెంబర్లు ఇవ్వాలని కోరుతూ రిలే నిరాహార దీక్షల్లో నల్ల ముసుగులు ధరించి రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. ఈకార్యక్రమంలో విజయ, ఆరోగ్యం, స్వామి, రత్నం, సుధాకర్, బిక్షపతి, యాకుబ్, చారి, గుంపుల మాలతి లత, ప్రమీల, లలిత, విజయ, భాగ్యమ్మ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బంది తీరు



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని తెలంగాణ బ్రాండ్ షాపులో శుక్రవారం ఎండ వేడిని తట్టుకోలేక ఓ వినియోగదారుడు చల్లని బీరు సేవించాలని షాప్ లోకి వెళ్లి బీరు తీసుకుంటే అందులో దృశ్యాన్ని చూసి షాక్ గురయ్యాడు, బీరు సీసాలో మొత్తం పాకూరు కనిపించడంతో సిబ్బందిని ఇదేంటి అని అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని, దీంతో వినియోగదారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. తాము సేవిస్తున్న మద్యంలో సైతం ఏమైనా కలిసి ఉన్నాయా సక్రమంగా ఉందా లేదా అనే ఆందోళనలో వినియోగదారులు అయోమయానికి గురయ్యారు. తెలంగాణ వైన్స్ పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ఎడల వినియోగదారులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం పొంచి ఉంది.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని వివిధ గ్రామాలలో గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించగా మండలకేంద్రంలో రోమన్ క్యాతలిక్ చర్చ్ కు సంబందించిన క్రైస్తవులు సాంప్రదాయపద్ధతులతో క్రీస్తు శిలువ మార్గం ప్రదర్శన చేశారు చేయగా భక్తులు కన్నీరు మున్నీరై భక్తిభావంలో మునిగిపోయారు.ఈసంధర్భంగా క్రైస్తమ గురువులు మాట్లాడుతూ ప్రభువైన యేసుక్రీస్తు ప్రపంచ మానవాలికోసం సిలువమీద కొట్టబడి మరణం పొంది సమాధి చేయబడడం జరిగిందని అన్నారు.కార్యక్రమంలో క్రైస్తవ భక్తులు,మతగురువులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సిరెడ్డిని పరామర్శించిన కొమ్మూరి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగా నర్సిరెడ్డి ప్రమాదవశాత్తు శుక్రవారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి వారిని పరామర్శించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వారి వెంట మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్, నాయకులు బాలరాజ్‌గౌడ్, కరుణాకర్, బాల్‌రెడ్డి, మహేందర్ రెడ్డి, ఇందిర ,కృష్ణస్వామి, సిద్దారెడ్డి, సిద్దిరాములు, దుర్గేష్, తదిరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. నర్సంపేట మండలంలోని ముత్తోజీపేట, రాజుపేట, ముత్యాలమ్మ తండ గ్రామాలలో సమావేశాలు నిర్వహించి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే రజతోత్సవ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27 న ఎల్కతుర్తి లో నిర్వహించే బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. అదేవిధముగా స్థానిక సంస్థలకు పదవీ కాలం పూర్తి అయ్యి సంవత్సరం దాటిందని, కానీ ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఎలాంటి కాలయాపన చేయకుండా వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరాములు, క్లస్టర్ ఇన్‌చార్జిలు మంచిక నర్సయ్య, మోటూరి రవి, తాళ్లపెల్లి రాం ప్రసాద్, కడారి కుమారస్వామి, గోలి శ్రీనివాసరెడి, మాజీ సర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షులు పోశాల లక్ష్మీ నారాయణ, మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి చాంద్ పాషా, రఘునాథ్, విజేందర్, జంగా మధు, పూజరి వెంకటేశ్వర్లు, తిక్క శీను, కాటిపాకల రవికుమార్, కాకి సతీష్, రవి, కృష్ణ, కుమారస్వామి, ముత్యాలమ్మ తండా మాజీ గ్రామ సర్పంచ్ భూక్యా సైదా, వార్డ్ మెంబర్లు జాటోత్ భీమ్లా, జాటోత్ లక్ష్మ ణ్ కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## స్థాయిని మరచిపోయి విమర్శలు చేయడం సబబుకాదు

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలం ఎప్పుడు ఏర్పడింది మండల అభివృద్ధికి కారకులెవ్వరో తెలుసుకోకుండా స్థాయిని మరిచి జనగామ ఎంఎల్ఏ పల్ల రాజేశ్వర్‌రెడ్డి, మాజీఎంఎల్ఏ డా,టి రాజయ్యపై వేలేరు మండలానికి చెందిన కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి సద్దాంహుస్సేన్,సలీమాలిక్ తదితరులు విమర్శలు చేయడం సబబు కాదని బిఆర్ఎస్ వేలేరు మండలనాయకులు గోవింద సురేష్,కొయ్యడ మహెందర్,మాజీవైస్ ఎంపిపి సంపత్ అన్నారు. శుక్రవారం వేలేరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ వేలేరు మండల ఇంచార్జ్ ఇట్టబోయిన భూపతిరాజు అద్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅథిధిగా హాజరై మాట్లాడారు.గురువారం మండలకేంద్రానికి మాజీఉపసర్పంచ్,కాంగ్రేస్ పార్టీ నాయకుడు సద్దాంహుస్సేన్ తదితర నాయకులు మాట్లాడుతూ సద్దాంపై పల్ల రాజేశ్వర్ రెడ్డి రైడీషీటర్ పెట్టించాడని అనడమేకాకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమిఅభివృద్ధి పనులు చేశారని రజతోత్సవాలు జరుకుంటున్నారని అనడం విడ్డూరంగా ఉందని వేలేరు మండలం ఎప్పుడు ఏర్పడింది,మండలంలో జరిగిన అభివృద్ధికి సంబందించిన జిఒ కాపీలను చూపిస్తాము బహిరంగ చర్చకు రండని సవాల్‌విసిరారు,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కష్టంతో గెలుపొందిన కడియం శ్రీహరి బిఆర్ఎస్‌ను వీడి తన కూతురును ఎంపిగా గెలిపించుకోవడం కోసం స్వార్ధ బుద్దితో కాంగ్రెస్ పార్టీలోకి మారడంపై సరైందికాదని తక్షణమే ఆయన ఎంఎల్ఏ పదవికి రాజీనామాచేయాలని డిమండ్ చేశారు.సద్దాంపై కేసులు పెట్టింది పల్ల రాజేశ్వర్‌రెడ్డి అని ఆయనపై విమర్శలు చేయడం తగదని ఎవ్వరు కేసులు పెట్టి రౌడీషీటర్ ఓపెన్ చేయించారో పోలీస్‌స్టేలో ఆర్‌టిఐ కింద వివరాలు సేకరించి నిజనిజాలు తెలుకోవాలని హెచ్చరిస్తూ నీవు చేసిన ఘనకార్యకాలు ప్రజలు గమనిస్తూనే ఉన్నారని నీవు ఒక్క వార్డు మాజీమెంబరువు వార్డు మాజీవార్డు మెంబరులాగే ఉండు మాబిఆర్ఎస్ నాయకుల జోలికి వస్తే నాలికలు కోస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో మాజీజడ్పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు,నర్సింగారావు,రాజేశ్వర్‌రెడ్డి, జాని, రాజు,తిరుపతి,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రనగర్ కాలనీ సమస్యలను పరిష్కరించాలి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ చౌరస్తాకు కూత వేటి దూరంలో ఉన్న ఇంద్రనగర్ కాలనీవాసుల సమస్యలను పరిష్కరించడంలో మున్సిపాలిటీ పాలకవర్గం ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలమయ్యారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బోట్ల చక్రపాణి విమర్శించారు. శుక్రవారం ఇంద్ర నగర్ కాలనీలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించగా అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు పేర్కొన్నారు. డ్రైనేజీ రెగ్యులర్ గా తీయకపోవడం డ్రైనేజీ వెడల్పు లేకపోవడంతో వర్షం వస్తే రెండు గంటల పాటు చెరువులను తలపించే లాగా కాలనీలు ఉన్నాయని వారన్నారు. అలాగే సీసీ రోడ్డు లేకపోవడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నట్లు వార్తలు ఉన్న రోడ్లను ఎత్తు పెంచి డ్రైనేజీని వెడల్పు చేసి రెగ్యులర్గా డ్రైనేజీని తీయాలని వారి డిమాండ్ చేశారు. లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని వారన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21న జరిగే ధర్నా కు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నార్త్ ఏరియా మండల నాయకులు మంద మల్లేశం, ఒంటెల పాపయ్య, కాలనీవాసులు లక్ష్మి , రాధా, అనిత, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## గీతా కార్మికులను సాంఘిక బహిష్కరణ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా తాళ్ల రాంపూర్ గ్రామంలో గీతా కార్మికులను సాంఘిక బహిష్కరణ చేసి శ్రీరామ నవమి నాడు గుడిలోకి వచ్చిన మహిళలను గెంటివేసి అవమానపరిచి, ఉపాధి కల్పించే ఈత చెట్లను తగులపెట్టిన విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కల్లు గీతా కార్మిక సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన రవి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ములుగు మండలం సర్వాపూర్‌లో ఆయన గీతా కార్మికులతో నిరసన చేశారు. ఈ సందర్భంగా రవిగౌడ్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా తాళ్ల రాంపూర్‌లో జరిగిన సంఘటన దృష్ట్యా విలేజ్ డెవలప్ కమిటీ పెద్దలను తక్షణమే అరెస్టు చేయాలని రవిగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ములుగు జిల్లా వ్యాప్తంగా కల్లు గీతా కార్మికులు తాటి వనాల దగ్గర నిరసన తెలియచేయడం జరిగింది. ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికైనా స్పందించి కల్లు గీతా కార్మికులను ఇతర చేతి వృత్తిదారులను వారి వృత్తులు చేసుకోవడానికి రక్షణ కల్పించాలని రవిగౌడ్ కోరారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ఖానాపూర్:** నర్సంపేట మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ వాల్ పోస్టర్లను బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిసిఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామి నాయక్, ఖానాపూర్ మండల చిలుకమ్మ తండా గ్రామ పంచాయతీలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామసహాయం ఉపేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బానోత్ వెంకన్న, గ్రామ క్లస్టర్ ఇన్‌చార్జిలు బోడా దేవేందర్, లకావత్ శ్రీనివాస్, ధరావత్ గణేష్, గుగులోతు వెంకన్న, గుగులోతు వీరన్న, భూక్య నారాయణ, జాటోత్ గోవిందు, బానోత్ వీరన్న, భూక్య మోతిలాల్, బానోత్ వెంకన్న, ముద్దంగుల సంపత్, ఊడుగుల రాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సంఘ సభ్యుడి కుటుంబానికి ఇన్సూరెన్స్ నగదు అందజేత



**ప్రజాపక్షం/ఖానాపూర్:** మండలంలోని సుభాష్ చంద్రబోస్ పురుషుల సంఘం సభ్యుడు మెరుగు శ్రీనివాస్ గత నెల రోజుల క్రితం అనార్యో కారణాలతో మరణించగా శుక్రవారం సంఘం తరపున రూ. 80వేల నగదును అతని నామినికి అందించారు. కష్టాల్లో ఉన్న వారికి సంఘం అందుబాటులో ఉంటుందని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బరిగల వీరన్న, గ్రూప్ సభ్యులు మెరుగు రవీందర్, రంగు కుమారస్వామి, కందుల లింగయ్య, బుడిగ శ్రీనివాస్, సంఘ నాయకులు చుడి లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మేడేను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** మే 1వ తేదీన ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామాలలో సీపీఎం, సీఐటీయూ జెండా ఆవిష్కరించాలని మేడే కార్యాక్రమంలో కార్మికులు, రైతాంగం, కూలీలు, ప్రజలందరు పాల్గొని మేడేను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శిమోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పాలకుర్తి మండల ఏంద్రంలోని ఐలమ్మ స్మారక భవనంలో ఏర్పాటుచేసిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, సోమన్న, సారయ్య, సోమసత్యం, ఇందారరెడ్డి, సంపత్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.